ఎంఫిల్.. పీహెచ్‌డీ- ఏమిటి తేడా?

పీజీ తర్వాత ఎంఫిల్ చేయొచ్చా? దీనికీ, పీహెచ్‌డీకీ తేడా ఏమిటి? - ఎం. ఆకాంక్ష

■ జాతీయ విద్యావిధానం -2020 ఆధారంగా 2022లో యూజీసీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం- దేశంలో ఏ యూనివర్సిటీ కూడా ఎంఫిల్ డిగ్రీలో అడ్మిషన్లు చేపట్టకూడదు. కొన్ని యూనివర్సిటీలు ఎంఫిల్ ప్రోగ్రాం కోసం నోటిఫికేషన్లు ఇవ్వడాన్ని యూజీసీ తప్పుపడుతూ డిసెంబరు 2023లో ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఒక ప్రకటన కూడా జారీ చేసింది. గతంలో కూడా కొన్ని యూనివర్సిటీలు దూరవిద్య ద్వారా ఎంఫిల్ ప్రోగ్రాంను అందించాయి. దూరవిద్యా విధానంలో పొందిన ఎంఫిల్ డిగ్రీలు చెల్లుబాటు కావని యూజీసీ చాలా సందర్భాల్లో తెలియజేసింది.

ఎంఫిల్/ పీహెచ్‌డీ చేయాలంటే పీజీలో 55 శాతం మార్కులు పొంది ఉండాలి. ఎంఫిల్, పీహెచ్‌డీ రెండూ రిసెర్చ్ డిగ్రీలే. కానీ, పీహెచ్‌డీ ప్రోగ్రాం కనీస వ్యవధి మూడు సంవత్సరాలు. ఎంఫిల్ వ్యవధి ఒక సంవత్సరమే! గతంలో పీజీ ప్రోగ్రాంలో ప్రాజెక్ట్ వర్క్ లేకపోవడం వల్ల పీహెచ్‌డీలో చేరాక పరిశోధనలో ఇబ్బందులు తలెత్తకుండా, పరిశోధన సన్నద్ధత కోసం ఎంఫిల్ డిగ్రీని ప్రవేశ పెట్టారు.

ప్రస్తుతం పీజీలో, డిగ్రీలో కూడా ప్రాజెక్ట్ వర్క్ ఉంటోంది. దీనివల్ల విద్యార్థులు డిగ్రీ/ పీజీలోనే పరిశోధన పద్ధతుల్లో శిక్షణ పొందుతున్నారు. నూతన విద్యావిధానం పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చాక నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీతో నేరుగా పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశం పొందే అవకాశాలుంటాయి. నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీతో నెట్ పరీక్షకు కూడా అర్హులయ్యే అవకాశం ఉంది. డిగ్రీ కాలేజీ/ యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి నెట్/ పీహెచ్‌డీ అర్హత సరిపోతుంది. పీహెచ్‌డీ ప్రవేశానికి ప్రత్యేక ప్రవేశ పరీక్ష కానీ, నెట్‌లో ఉత్తీర్ణత కానీ అవసరం.

ఎంఫిల్ డిగ్రీతో లభించే ప్రత్యేక ప్రయోజనం ఏమీ లేదు. ఎవరైనా ఎంఫిల్ ప్రోగ్రాంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇస్తే.. అందులో చేరి మోసపోకండి!

అందువల్ల ఎంఫిల్ డిగ్రీతో లభించే ప్రత్యేక ప్రయోజనం ఏమీ లేదు. ఎవరైనా ఎంఫిల్ ప్రోగ్రాంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇస్తే.. అందులో చేరి మోసపోకండి!

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

తిరుపతి జిల్లాలో ప్రొటెక్షన్ ఆఫీసర్, అకౌంటెంట్‌లు

తిరుపతిలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం- ఒప్పంద ప్రాతిపదికన తిరుపతి జిల్లాలో 10 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

✦ సోషల్ వర్కర్ కమ్- ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేటర్- 1
✦ నర్స్- 1 ✦ డాక్టర్ (పార్ట్ టైం)- 1
✦ ఆయా (మహిళలు)- 6 ✦ చౌకీదార్- 1

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.
వయసు: 25-42 ఏళ్ల మధ్య ఉండాలి.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, తిరుపతి, తిరుపతి జిల్లా' చిరునామాకు పంపించాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 26.01.2024.
వెబ్‌సైట్: https://tirupati.ap.gov.in/

విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో..

తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వీఎస్ఎస్‌సీ), స్పేస్ ఫిజిక్స్ లాబొరేటరీ 5 జూనియర్ రిసెర్చ్ ఫెలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

అర్హతలు: ఎమ్మెస్సీ (ఫిజిక్స్/ అప్లైడ్ ఫిజిక్స్/ ఇంజినీరింగ్ ఫిజిక్స్/ స్పేస్ ఫిజిక్స్/ అట్మాస్ఫియరిక్ సైన్స్/ మెటియరాలజీ/ ప్లానెటరీ సైన్సెస్). ఎంఎస్/ ఎంఈ, ఎంటెక్ (ఫిజిక్స్/ అట్మాస్ఫియరిక్ సైన్స్/ ప్లానెటరీ సైన్స్/ ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్/ అప్లైడ్ ఫిజిక్స్/ ఇంజినీరింగ్ ఫిజిక్స్). సీఎస్ఐఆర్- యూజీసీ నెట్/ గేట్/ జెస్ట్‌లో అర్హత సాధించి ఉండాలి.
వయసు: 30.01.2024 నాటికి 28 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: దరఖాస్తుల షార్ట్-లిస్ట్ చేసి అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30.01.2024.
వెబ్‌సైట్: https://www.vssc.gov.in/advt329.html

ప్రవేశాలు

ఐఐపీ ముంబయిలో డిప్లామా

ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ 2024-2025 విద్యా సంవత్సరానికి కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

1. 60వ బ్యాచ్- ఇంటెన్సివ్ ట్రైనింగ్ కోర్సు (ప్యాకేజింగ్)
వ్యవధి: 3 నెలలు (ఫుల్ టైమ్)
అర్హత: 12వ తరగతి/ ఐటీఐ. **వయసు:** పరిమితి లేదు.

2. డిప్లామా ఇన్ ప్యాకేజింగ్
వ్యవధి: 18 నెలలు (కరస్పాండెన్స్ ద్వారా)
అర్హత: ఏదైనా విభాగంలో డిప్లామా. ప్యాకేజింగ్ రంగంలో ఏడాది పని అనుభవం. **వయసు:** పరిమితి లేదు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29.02.2024.
వెబ్‌సైట్: https://www.iip-in.com/

ఆర్థిక మాంద్య పరిస్థితులు ఉద్యోగ నియామకాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఐటీ రంగంలో ప్రవేశించాలనుకునే విద్యార్థులను కలవరపరుస్తున్న విషయమిదే. వ్యూహాత్మకంగా మెరుగైన సంసిద్ధతతో ఉంటే ఎలాంటి అవరోధాలెదురైనా తట్టుకుని కెరియర్‌లో మున్ముందుకు సాగే వీలుంటుంది. మరి అందుకు ఏ మెలకువలు పాటించాలి? నిపుణుల సూచనలివిగో!

ప్రతికూల పరిస్థితులకు మీ సంసిద్ధత ఎంత?

ఐటీ ఆశావహులు ప్రధానంగా తమ దృక్పథాన్ని మార్చుకోవడం అవసరం. ప్రతి అవరోధాన్నీ అవకాశంగా చూసే దృష్టిని పెంచుకోవాలి. విభిన్న నైపుణ్యాలను పొందడం, వాస్తవిక దృష్టికి పదును పెట్టడం ద్వారా మరింత బలంగా మారే ప్రయత్నం చేయాలి. ఎప్పటికప్పుడు నేర్చుకోవడంలో నిమగ్నమై ఉండటం అత్యంత కీలకం.

వాస్తవాలను అంగీకరించండి

ఉద్యోగ ఆపర్లకు సుదీర్ఘ కాల వ్యవధి పడుతున్నా, వరుస ప్రయత్నాలు విఫలమవుతున్నా... నిరాశపడకూడదు. వాస్తవాలను అంగీకరించే మనఃస్థితిని పెంచుకోవాలి. దీని అర్థం మీకు సామర్థ్యం లేదని కాదు. మీరు అవకాశాన్ని కోల్పోయిన ప్రతిసారీ మీకు ఉద్యోగాలు పొందడానికి అనేక ఇతర మార్గాలు ఉన్నాయని గుర్తుంచుకోండి. ఎందుకంటే ప్రపంచంలో మీకు తగిన ఉద్యోగమిచ్చే నియామక సంస్థలు ఇంకా చాలా ఉన్నాయి.

ఇవి నేర్చుకుంటే మేలు

మీ కోర్ స్టడీస్‌కు మించి డిమాండ్ ఉన్న నైపుణ్యాలను పొందాలి. దీనిపై దృష్టి పెట్టండి. క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ- ఎంఎల్ బేసిక్స్, డేటా అనలిటిక్స్ గురించి నేర్చుకోండి. వివిధ సంస్థలకు ఏఐ, క్లౌడ్ నిపుణులు అవసరం. ఎందుకంటే చాలా కంపెనీలు తమ సాంప్రదాయిక డేటాబేస్‌ల నుంచి క్లౌడ్‌కు వస్తున్నాయి. ఫుల్‌స్టాక్, ఏఐ, బీఐ, క్లౌడ్ నిపుణులు ఎల్లప్పుడూ అవసరమే. మీరు వీటిని ఉచితంగా నేర్చుకోవడానికీ, నైపుణ్యం పొందటానికీ అనేక వనరులు అందుబాటులో ఉన్నాయి. ఉదాహరణకు.. కోర్స్‌ఎరా, గూగుల్ ఎంఎల్, మైక్రోసాఫ్ట్ అజ్యూర్, యుడెమీ మొదలైన ఆన్‌లైన్ వేదికలు.

నెట్‌వర్కింగ్‌తో ప్రయోజనాలు

పరిశ్రమ నిపుణులతో క్రియాత్మకంగా అనుసంధానం ఏర్పరుచుకోండి. వర్చువల్ ఫోరమ్‌లకు హాజరవ్వండి. అలాగే ఆన్‌లైన్ కమ్యూనిటీల్లో పాల్గొనండి. నెట్‌వర్కింగ్.. తలుపులు తెరుస్తుంది, విలువైన మార్గదర్శకత్వాన్ని ప్రోత్సహిస్తుంది. 'మీ నెట్‌వర్క్ మీ ఆస్తి' అని గ్రహించాలి. ఇది వేగంగా నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. మీ నైపుణ్యాలకు సరిపోయే ఉద్యోగాన్ని వేగంగా పొందడంలోనూ సహాయపడుతుంది. ఈవెంట్‌లకు వెళ్లండి, సంబంధిత వ్యక్తులను కలిసి మాట్లాడండి. మీరు ఏమి చేయగలరో, మీరు దేనిలో మెరుగ్గా ఉన్నారో స్పష్టం చేయండి.

కొలువుకు ప్రత్యామ్నాయం

ప్రతి ఒక్కరూ ఒక కంపెనీలో 9 గంటలు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు. మీరు ఫ్రీలాన్స్ డెవలపర్/డిజైనర్‌గా ఉండటానికి ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. మాంద్యం సమయంలో కూడా అధిక ఆదాయాలు ఉంటాయి. ఇది మీరు మీ ఉద్యోగం కోసం ఎలా శోధిస్తున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అయితే మీరు నైపుణ్యాలతో సిద్ధంగా ఉండటం చాలా ముఖ్యం.

స్టార్టప్ ఉద్యోగాల్లో..

అందరూ బహుళాజాతి సంస్థల్లో (ఎంఎన్‌సీలు) పనిచేయాలనే నియమం లేదు. మీరు మీ పనికి విలువనిచ్చే కంపెనీని ఎంచుకోవడం చాలా ముఖ్యం. అంతేకానీ సంస్థలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యకో, సంస్థ అందించే ఆకర్షణీయమైన సౌకర్యాలకో ప్రాముఖ్యం ఇవ్వకూడదు. అసలు ప్రతి ఎంఎన్‌సీ ఒకప్పుడు స్టార్టప్ సంస్థేనని గుర్తుంచుకోండి. వాస్తవానికి స్టార్టప్‌లలో సబ్జెక్టులను సులభంగానూ, వేగంగానూ నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. అక్కడైతే ప్రతి ఒక్కరూ మీ పనికి విలువ ఇస్తారు. ప్రతి చిన్న విజయం ఒక వేడుక మాదిరి ఉంటుంది.

రెజ్యూమె ఏం చెప్తోంది?

మీకు నైపుణ్యాలు ఉన్నప్పటికీ వాటిని ఎలా ప్రదర్శించాలనేది కూడా ప్రధానం. మీరు పాల్గొన్న హ్యాకథాన్‌లు, చేసిన ప్రాజెక్ట్‌లు, ఇంటర్న్‌షిప్‌లను మీ రెజ్యూమే స్పష్టంగా ప్రతిబింబించాలి. ఇది ఇతరుల రెజ్యూమె కంటే ఎలా ఉత్తమమైనది అనేదానిపై పూర్తి సమాచారంతో ఉండాలి. మీ రెజ్యూమే ఎంపికయితే అది మాంద్యంలో కూడా విజయానికి మొదటి మెట్టు అవుతుంది.

సముచిత నైపుణ్యాలపై దృష్టి

ఏఐ క్లౌడ్‌తో పాటు- ఎక్స్‌టెండెడ్ రియాలిటీ, గేమింగ్ టెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి మీ సృజనాత్మకతను చూపించగల నైపుణ్యాలపై దృష్టి పెట్టండి. ఇన్నర్మేషన్ టెక్నాలజీలోని గొప్పతనం ఏమిటంటే... ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలకు దీనితో సంబంధం ఉంటుంది.

ఉత్తమ ప్రాజెక్టులు

వ్యక్తిగత ప్రాజెక్టులకు సంబంధించిన బలమైన పోర్ట్‌ఫోలియోను రూపొందించండి. లేకుంటే ఓపెన్ సోర్స్ కార్యక్రమాలకు సహకరించండి. మీ సమస్యా పరిష్కార నైపుణ్యాలనూ, ప్రయోగాత్మక అనుభవాన్నీ ప్రదర్శించండి. ప్రాజెక్టుల్లో ఉత్తమమైన వాటిని అమలు చేయడానికి ప్రయత్నించండి. మీ ఉద్యోగ విజయం మీరు నిర్మించే ఉత్తమ ప్రాజెక్టులపై ఆధారపడి ఉంటుంది.

చేసే ప్రాజెక్టులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చెయిన్, సైబర్ సెక్యూరిటీల నైపుణ్యాలతో ఉన్న కాన్సెప్టులను ఎంచుకోండి. దీనివల్ల టెక్నాలజీకి మీరు దగ్గరగా ఉన్నారని కంపెనీలు భావిస్తాయి. ఇలా చేయడంవల్ల ఫ్రీలాన్సింగ్, స్వల్పకాలిక ఉద్యోగాలకు అవకాశాలు పెరుగుతాయి. ప్రాజెక్టులో కచ్చితంగా రోజూ చేసే పని సామర్థ్యాన్ని పెంచే ఒక పద్ధతీ, దాని విశిష్టతా ఉండేలా చూడాలి. ఎందుకంటే ఏ ఉత్పత్తిని తయారుచేసినా వినియోగదారుల కోణం ముఖ్యం. అలాగే.. ఎల్లప్పుడూ సానుకూలతతో ఉండటం, నిపుణుల నుంచి నిరంతరం నేర్చుకోవడం ముఖ్యం.

గిట్ హబ్ వేదికలో...

మీరు గిట్‌హబ్ వేదికలో సొంత రిపోజిటరీని సృష్టించడం కూడా ముఖ్యం. గిట్ హబ్ విద్యార్థులకూ, ప్రొఫెషనల్స్‌కూ ఒక ఆధార్ కార్డ్ డిపాజిటరీలా పనిచేస్తుంది. చేసే ఏ ప్రాజెక్టు అయినా సరే, దీనిలో భద్రపరచడం వల్ల మీరు ఎన్ని ప్రాజెక్టులు చేశారు, వాటిలో మీ నైపుణ్యం, కోడింగ్ ఎలా వాడారు అనేవి కంపెనీలకు అర్థం అవుతాయి.

ఈ సాంకేతిక యుగంలో ఈ వేదిక ఎంతగా ఉపయోగపడుతుందంటే అసలు రెజ్యూమెతో అవసరం ఉండదు. అలాగే ఫోరమ్‌లలో కథనాలను అందించడం, ప్రశ్నలకు మేటి సమాధానాలివ్వడం లాంటివి చేయవచ్చు.

- మధు వడ్లమాని
మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్

సీఆర్‌పీఎఫ్‌లో అవకాశాలు

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) స్పోర్ట్స్ కోటా కింద గ్రూప్-సి విభాగంలో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) నాన్-గెజిటెడ్ అండ్ నాన్ మినిస్టీరియల్ 169 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. పురుష, మహిళా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన అభ్యర్థులు దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ విధులు నిర్వర్తించే అవకాశం పొందవచ్చు.

క్రీడా ప్రదర్శన, స్పోర్ట్స్ ట్రయల్ టెస్ట్, వైద్య పరీక్షలు, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. 1.1.2021 నుంచి 31.12.23 మధ్య వివిధ క్రీడల్లో పాల్గొని.. పొందిన పతకాల ఆధారంగా మార్కులు ఇస్తారు.

క్రీడా విభాగాలు: జిమ్నాస్టిక్స్, జూడో, వుషు, షూటింగ్, బాక్సింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ, రెజ్లింగ్ ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్, తైక్వాండో, వాటర్ స్పోర్ట్స్ కయాక్, కానో, రోయింగ్, బాడీబిల్డింగ్, వెయిట్‌లిఫ్టింగ్, స్విమ్మింగ్, ట్రెక్కాన్, డైవింగ్, డైవింగ్ ఈక్వెస్ట్రియన్, యాచింగ్, ఐస్ హాకీ, ఐస్ స్కేటింగ్, ఐస్ స్కీయింగ్.

మొత్తం 169 ఉద్యోగాల్లో మహిళలకు 86, పురుషులకు 83 కేటాయించారు. దరఖాస్తు రుసుము రూ.100. ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులకు ఫీజు లేదు.

ఎవరు అర్హులు?

అభ్యర్థులు పదోతరగతి పాసై, నిర్దిష్ట శారీరక దార్ఢ్యంతోపాటు సంబంధిత క్రీడాంశాల్లో అర్హత సాధించాలి. 15.02.2024 నాటికి 18 నుంచి 23 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో జనరల్ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీలకు 10 ఏళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు 8 ఏళ్లు, డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు 5 ఏళ్ల సడలింపు ఉంటుంది.

శారీరక ప్రమాణాలు

పురుష అభ్యర్థుల ఎత్తు 170 సెం.మీ., ఛాతీ 80 సెం.మీ. ఉండాలి. గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ. పెరగాలి. మహిళా అభ్యర్థుల ఎత్తు 157 సెం.మీ. ఉండాలి.

- ఎస్సీ, ఎస్టీ పురుష అభ్యర్థుల ఎత్తు 162 సెం.మీ., ఛాతీ 76 సెం.మీ. ఉండాలి. మహిళా అభ్యర్థుల ఎత్తు 150 సెం.మీ. ఉండాలి.
- అభ్యర్థులకు వర్ణ అంధత్వం, ఇతర దృష్టి సంబంధిత సమస్యలు ఏమీ ఉండకూడదు.

01.01.2021 నుంచి 31.12.2023 వరకూ జరిగిన వివిధ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించిన అభ్యర్థులకు అడ్మిట్ కార్డులు జారీచేస్తారు. తర్వాత వీరికి ధ్రువపత్రాల పరిశీలన, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ), డీటెయిల్డ్ మెడికల్ ఎగ్జామినేషన్, రివ్యూ మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించి.. అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: 15.02.2024
వెబ్‌సైట్: https://recruitment.crpf.gov.in/

మార్కుల కేటాయింపు

వివిధ క్రీడా పోటీల్లో సాధించిన పతకాలను బట్టి మార్కులు ఇస్తారు.
ఒలింపిక్ గేమ్స్/ సమ్మర్/ వింటర్ పోటీలు: బంగారు పతకానికి 100, వెండికి 96, కాంస్యానికి 92, పాల్గొన్నవారికి 80 మార్కులు ఇస్తారు.
వరల్డ్ ఛాంపియన్‌షిప్/ వరల్డ్ కప్: బంగారుకు 90, వెండి 86, కాంస్యానికి 82, పాల్గొంటే 70 మార్కులు.
ఏషియన్ గేమ్స్/ కామన్‌వెల్త్ గేమ్స్ (4 ఏళ్లు): బంగారుకు 80, వెండికి 76, కాంస్యానికి 72, పాల్గొంటే 60 మార్కులు.
ఏషియన్ ఛాంపియన్‌షిప్/ కప్/ కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్: బంగారుకు 70, వెండికి 66, కాంస్యానికి 62, పాల్గొంటే 50 మార్కులు.
యూత్ ఒలింపిక్ గేమ్స్: బంగారుకు 60, వెండికి 56, కాంస్యానికి 52, పాల్గొంటే 40 మార్కులు.
యూత్/జూనియర్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ అండ్ యూత్/ జూనియర్ కామన్‌వెల్త్ ఛాంపియన్‌షిప్: బంగారుకు 50, వెండికి 46, కాంస్యానికి 42, పాల్గొంటే 30 మార్కులు.
సాఫ్ గేమ్, ఇతర అంతర్జాతీయ పోటీలు: బంగారుకు 40, వెండికి 36, కాంస్యానికి 32, పాల్గొంటే 26 మార్కులు.
నేషనల్ గేమ్స్, సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ఇండివిడ్యువల్ మెడల్ విభాగం: బంగారుకు 30, వెండికి 26, పాల్గొంటే 22 మార్కులు.
టీమ్ మెడల్ ఇన్ ఇండివిడ్యుయల్ స్పోర్ట్స్: బంగారుకు 26, వెండికి 22, కాంస్యానికి 18 మార్కులు.
యూత్/ జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ ఇండివిడ్యువల్ మెడల్: బంగారుకు 20, వెండికి 16, కాంస్యానికి 12 మార్కులు.
టీమ్ మెడల్ ఇన్ ఇండివిడ్యువల్ స్పోర్ట్స్: బంగారుకు 16, వెండికి 12, కాంస్యానికి 8 మార్కులు.



తాజా ఇంటర్న్‌షిప్‌లు

చెన్నై, కోజికోడ్, వైజాగ్, బెంగళూరులలో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: డెలివరీ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.2,000 + ఇన్సెంటివ్స్
దరఖాస్తు గడువు: జనవరి 24
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, మార్కెటింగ్, మార్కెటింగ్ ప్రోగ్రామ్స్ నైపుణ్యాలు
internshala.com/i/af2d52

అమలాపురం, నవీ ముంబయి, హైదరాబాద్, నాగ్‌పుర్‌లలో

హోటల్ మేనేజ్‌మెంట్

సంస్థ: మండే హోటల్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000-7,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: హోటల్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, గెస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఆప్టిమైజేషన్, మార్కెటింగ్ కోఆర్డినేషన్ అండ్ ఎగ్జిక్యూషన్, సోషల్ మీడియా క్యాంపెయిన్స్ నైపుణ్యాలు
internshala.com/i/d21564

విశాఖపట్నం, వరంగల్, హైదరాబాద్, కాకినాడల్లో

యూత్ అండ్ విమెన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్

సంస్థ: ఇక్కా లెర్నింగ్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 29
అర్హతలు: నెట్‌వర్కింగ్, కాంటాక్ట్ అక్విజిషన్, అప్రూవల్ అక్విజిషన్, ప్రోగ్రామ్ ఆన్‌బోర్డింగ్
internshala.com/i/35baf5

విశాఖపట్నంలో

మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్

సంస్థ: స్కిల్ గ్లోబల్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.30,000-50,000
దరఖాస్తు గడువు: జనవరి 24
అర్హతలు: డేటా అనాలిసిస్, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
internshala.com/i/8b7121

హైదరాబాద్‌లో

జర్నలిజం

సంస్థ: పెట్రికర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 25
అర్హతలు: యాంకరింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హిందీ మాట్లాడటం, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/b68f39

అడ్మినిస్ట్రేషన్

సంస్థ: డీపీకే
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, గూగుల్ సూట్, గూగుల్ వర్క్‌స్పేస్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/5e5051

డీప్‌ధాట్ ఎడ్యుటెక్ వెంచర్స్

1. ఎడ్యుకేషన్ పాలసీ రిసెర్చ్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/1a4fcb

2. ఫిజిక్స్ ఎడ్యుకేషన్ రిసెర్చ్ ఫెలోషిప్
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: ఫిజిక్స్ నైపుణ్యం
internshala.com/i/821a11

పెట్రికర్ ఇన్వెస్ట్‌మెంట్

1. గ్రాఫిక్ డిజైన్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో నైపుణ్యాలు
internshala.com/i/f65b0e

2. సెకండరీ రిసెర్చ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: లిటరేచర్ రివ్యూ, మార్కెట్ అనాలిసిస్, డేటా కలెక్షన్ అండ్ వ్యాలిడేషన్, రిపోర్ట్ జనరేషన్, క్రాస్-ఫంక్షనల్ కొలాబరేషన్ నైపుణ్యాలు
internshala.com/i/1c5668

3. రిసెర్చ్ (ఎంటర్‌టైన్‌మెంట్)
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 26
అర్హతలు: డేటా అనాలిసిస్, పొలికల్ రిసెర్చ్, క్లైంట్ రిపోర్టింగ్, ట్రెండ్ మానిటరింగ్, లిటరేచర్ రివ్యూ, మార్కెట్ అనాలిసిస్ నైపుణ్యాలు
internshala.com/i/ff494c

ఈఎస్ఐసీలో అసోసియేట్ ప్రొఫెసర్లు

హైదరాబాదు సనత్‌నగర్‌లోని కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్... ఒప్పంద ప్రాతిపదికన 4 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
విభాగాలు: న్యూరో సర్జరీ, యూరాలజీ. **అర్హత:** మెడికల్ పీజీ.
వేతనం: నెలకు రూ.78,800. **వయసు:** 69 ఏళ్లు మించకూడదు.
వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 30.01.2024.
వేదిక: ఈఎస్ఐసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కాన్ఫరెన్స్ రూమ్, రెండో అంతస్తు, సనత్‌నగర్, హైదరాబాద్.
వెబ్‌సైట్: https://www.esic.gov.in/